

# మనీకథ

ఎం. సుబ్బరామరెడ్డి

అది మద్రాసు మహానగరం. ఆ రోజు ఆదివారం. మెడికల్ కాలేజీకి శెలవు కావటంతో పైనల్ ఇయిర్ కృపానిధి తన స్వగ్రామానికి బయల్దేరాడు. దొరబాబులా తయారయి బస్‌స్టేజీ వద్ద కొచ్చాడు. పల్లవన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డీలక్స్ కోచ్ అప్పుడే వచ్చింది. పది మైళ్ళలోని సమీప పాళెంకు టిక్కెట్ తీసికొన్నాడు.

సీట్లో కూచోగానే టేప్ కున్న టేప్ పాటలు విప్పసాగింది ప్రయాణీకుల అభిరుచి. భాషను బట్టి ఒక్కొక్క పాటే తరుముకొస్తున్నది

తెలుగువారి జోలపాట 'జో అచ్యుతానంద జోజో ముకుంద' రాగానే కృపానిధి తన్మయంగా నిద్రపోయాడు. ఒక్కొక్క టేప్ తిరుగుతున్నది. ఒక్కొక్కమారు వెనక్కి జరిగిపోతున్నది.

కాసేపటికి సుదూరపాళెం స్టేజిలో బస్సాగింది.

'మేలుకో! శ్రీరంగ' తెలుగు పాట వంతు వచ్చింది.

మేలుకున్నాడు కృపానిధి.

చూస్తే అది సుదూర పాళెం. మద్రాసుకు ఇరవై మైళ్ళలోని గ్రామం. అంటే తను టిక్కెట్ తీసుకున్న గ్రామం సమీపపాళెం దాటి పదిమైళ్ళు మాత్రమే వచ్చాడు. కలవరపడ్డాడు. కండక్టర్ ఈ రాజకుమారుణ్ణి గుర్తించి "మీరు సమీపపాళెం దిగాలి గదా" అన్నాడు

"అవును! పొరపాటయిపోయిందే అక్కడే దిగాలి. అదే మా వూరు. నిద్ర పోయాను. బస్సాగిందో లేదో అక్కడ. మీరు కేకవేశారో లేదో నాకు వినపళ్ళేదు."

"బస్సేమో ఆగింది. నేను వూరుపేరు మూడు దఫాలు పిలిచాను. అసలు నేనీ కండక్టర్ కొలువుకు రాకముందు కోర్టువద్ద జవానుగా పనిచేసేవాణ్ణి. ఆ వృత్తిలో కూడా పిలిచిన పేరునే మూడుమార్లు పిలవాలి. సరేలెండి ఎవరివల్లనైనా పొరపాటయిపోయింది. మీరు సమీప పాళెంపోవాలి గదా! ఇక్కడే దిగుండండి బస్ టెర్మినస్ పోయివస్తుంది. సమీపపాళెం వద్దురుగాని" "మర్యాద ఇచ్చి మన్నన పొందండి." "ప్రజాసేవయే మా కర్తవ్యం" అన్నవి బస్సు కిరుప్రక్కల వ్రాయబడిన వినాదాలు.

మరో గంటకు అదే బస్సు రానేవచ్చింది. మిగతా ఎక్కే ప్రయాణీకుల్ని కూడా తోసి రాజని కండక్టర్ కృపానిధి కోసం వెతుకుతూన్నట్టు కనుపించాడు.

కాసేపటికి సమీప పాళెంలో దిగాడు కృపానిధి. డబ్బు ఇవ్వబోయాడు. కండక్టర్ వద్దన్నాడు. అతని సంస్కారానికి అమాయకత్వానికి ఇతని రాతిగుండె ద్రవించింది. ఆయన ఖాకీ బట్టలు కలగాపులగపు భాషతో ఈయన ఖరీదైన దుస్తులు. స్వచ్ఛమైన ఇంగ్లీషు భాషతో పోల్చిచూస్తే ఎంతో అగాథముంది.

అసలు కండక్టర్ వుద్యోగం కొన్ని అంశాలతో పోల్చిచూస్తే కలెక్టరు ఉద్యోగం కంటె విలువైనది. జ్ఞాపకశక్తి. సమయస్ఫూర్తిమీద ఆధారపడిందీ కండక్టర్. నౌకరి. నిత్యం ఎందరో ప్రయాణీకులు ఎక్కుతుంటారు దిగుతుంటారు. కేవలం వారి ముఖ వర్ఛస్సు. అందం. ఆకారం ఆధారంగా డబ్బు వసూలు చేస్తాడు. కాని కండక్టర్ మేధతో బాటు ప్రయాణీకుని నీతిమీద కూడా నడవాలి ఈ ఉద్యోగం.

కాని ఎంతో ప్రతిభ. అనుభవం వున్న ఈ కండక్టర్ మోసం. అవినీతి అలుముకున్న ఈ డాక్టర్‌బాబు కృపానిధిముందు వెలవెలబోయాడు. ఎందుకూ కొరగాకుండా పోయాడు.

అసలు కృపానిధి గ్రామం సుదూర పాళెం. టిక్కెట్ కొన్నది సమీపపాళెం. అందుకే సమీపపాళెం సమీపించేప్పటికి నిద్రపట్టింది. అందుకే సుదూర పాళెం అల్లంత దూరంలో వుండగనే మెలకువ వచ్చింది. డబ్బుతోబాటు కండక్టర్ సానుభూతి కూడా మిగిలింది. బస్సు కొసకు పోయి వచ్చేలోగా ఇంటికి పోయాడు. పని పూర్తి చేసుకుని వచ్చాడు. దర్జాగా, బెట్టుసరిగా, గౌరవంగా కండక్టర్ ఆహ్వానంపై తిరిగి బస్సెక్కాడు. సమీపపాళెం దిగాడు. అక్కడినుంచి వేరే బస్సులో తన డబ్బుతో మద్రాసు చేరాడు. అంటే మద్రాసు నుంచి సమీపపాళెం. తిరిగి సమీప పాళెం నుంచి మద్రాసు వరకు మాత్రమే తన డబ్బు ఖర్చు చేశాడు. మిగతాదంతా బూటకపు అక్రమ ప్రయాణమే. ●

---

సింపుల్‌గా చిన్న డాబాయిల్లు వేసుకుంటే ఇంత లోనూ కట్టాల్సి వచ్చేది కాదు. అమ్మాయి, అల్లుడూ రావడానికీ బావుండేది. గోవిందుడి చదువుకీ ఇంతకష్టపడాల్సొచ్చేది కాదని ఇప్పుడనుకుంటున్నా."—

ఉలిక్కిపడి తలలెత్తి చూశారు వాసూ, కామేశం. నిద్ర పట్టలేదేమో, ఎప్పుడొచ్చి కూచున్నాడో చిన్నాన్నగుమ్మంమీద రెండు చేతులమధ్య తలపెట్టు కూర్చున్నాడు. వాసూకి భయమేసింది. చిన్నాన్న ఏమైనా నొచ్చుకున్నాడేమోనని.

"లోనింకా ఎన్నాళ్ళు కట్టాలి చిన్నాన్నా? మేడ మీదొచ్చే అద్దె లోనుకీ వాడి చదువుకీ సరిపోదూ!" ఎలాగో సద్దుకుని అడిగాడు.

"ఎన్నాళ్ళేమిట్రా ఎన్నేళ్ళు నుంచి కడ్తున్నాను? వచ్చేయేటికి పూర్తవుతుంది. అప్పటి కయిదేళ్ళ సర్వీసుంటుంది నాకు. అప్పటికి గోవిందుడి చదువూ ఓ కొలిక్కి వస్తుంది. సర్వీసులో చివరి అయిదేళ్ళయినా సుఖపడ్తానని ఆశ. అదీవాడు ఏ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుకో వెళ్తాననక పోతేనని యిన్నాళ్ళూ అనుకునే వాణ్ణి! ఇక అనుకోన్లే. చెప్పావుగా! నా సుఖం నేనూ చూసుకుంటాను. పై చదువు కావాలంటే వాడి స్వశక్తితోనే వాడు చదువుకోవాలి!"—

"అహఁ. ఏదో వాదన్లోపడి ఏదేదో అనేశామని అనుకోకు చిన్నాన్నా! ఎంత సేపై కూర్చున్నావేమిటి.. నిద్రపట్టలేదా?" గిల్టీగా అన్నాడు వాసు

"ఎంత సేపేమిట్రా.. మిల్క్ వ్యాన్ వచ్చేస్తుంది. పాల పాకెట్ తేవాలి మీరికనైనా పడుకోండి కాస్త తెల్లారేదాకా"- అంటూ లేచాడు చిన్నాన్న. ●